
https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 08
మంగళవారం / మార్చి 21 / 2023
https://vijayamdaily.com





2లో..

# శ్రీరామ నవమి ఏర్పాట్లపై మంత్రి పువ్వాడ సమీక్ష..

- 30న వైభవోపేతంగా కళ్యాణం, 31న పుష్కర పట్టాభిషేకం
- కొనసాగుతున్న పనులను వివరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్
- ఈసారి భక్తులు తాకిడి ఎక్కువ ఉండే అవకాశం అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

2లో..

(భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి-విజయం న్యూస్)

ఈ నెల 30వ తేదిన శ్రీరామ నవమి పురస్కరించుకుని భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఈసారి అంగరంగ వైభవంగా నిర్వించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. రెండో అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో స్వామివారి కల్యాణ మహోత్సవం వేలాదిగా భక్తజన సందోహనం నడుమ వైభవోపేతంగా ఈనెల 30న జరిగే స్వామివారి కళ్యాణ ఉత్సవం కై భక్తులకు



ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాల ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయలో జిల్లా కలెక్టర్ అనుదీప్ అధ్వర్యంలో ఆలయ అధికారులు, పోలీస్, పంచాయతిరాజ్, విద్యుత్, రవాణా, గ్రామ పంచాయతి, ఆర్టీసి,

# పేదల కుటుంబాలకు ఆసరగా

## పరామర్శించి పదివేలతో చేయూతనందించిన ఎమ్మెల్యే సతిమణి

## 49 కుటుంబాలకు రూ.4.90లక్షల అర్థిక సహాయం

(కూసుమంచి-విజయం న్యూస్)

పాలేరు నియోజకవర్గంలోని నిరుపేదలకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చేయూతనందిస్తున్న సంగతి తెలిసిందే. చనిపోయిన కుటుంబాలను పరామర్శించి, ప్రతి కుటుంబానికి రూ.10వేల అర్థిక సహాయాన్ని అందిస్తుండగా సోమవారం కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో చనిపోయిన కుటుంబాలను ఎమ్మెల్యే సతిమణి విజయమ్మ పరామర్శించి వారికి రూ.10వేల అర్థిక సహాయం చేశారు. మొత్తం 49మందికి ఒక్కోక్క కుటుంబానికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.4.90లక్షలను అందజేశారు. కూసుమంచి మండలం నేలపట్ల కుమ్మరికుంట్ల కుషాల్ కోక్యా తండా తేజావత్ బావ్ సింగ్,బాణోత్ శాంత లోక్యా తండా వడిత్య ఆగి బొటీమీది తండా బాణోత్ చంద్రు, మల్లేపల్లి చేరుకుపల్లి కనకమ్మ,చల్లా బాబు, జక్కేపల్లి కాలని పులిపాటి కౌసల్య, భగవాన్ తండా తేజావత్ మంగతి, గోరీలపాడు తండా జర్పుల రాంజా, ఒంటి గుడిసె తండా ధారవత్ కపుర్య, జుజ్జుల్ రావుపేట మార్గం చౌడయ్య,వేముల లింగయ్య, నాయకన్ గూడెం డోలు వెంకటమ్మ, దానబోయినచిన్న వెంకన్న,కామళ్ళ పాపారావు,బొంకూరి పెద్ద భిక్షం,ఎల్లిమల్ల గురవయ్య,దాసరి నాగయ్య,ఇటికాల పుల్లమ్మ ఈశ్వరమాధారం బుయ్య యదయ్య,జంగలి నారాయణమ్మ ఎర్రగడ్డ తండా బాణోత్ సురేష్ పురియా తండా బాధావత్ సువాలీ ఉడతలగూడెం వేల్పుల మల్లయ్య గైగోళ్ళపల్లి గుండెపొంగు ఉప్పమ్మ చింతల తండా బాధావత్ లచ్చిరాం బోడియా తండా



# ఖమ్మం మార్కెట్‌లో మిర్చికి రికార్డు స్థాయి ధర

- క్వింటాల్‌కు రూ.25,550.
- జెండా పాటలో పాల్గొన్న మంత్రి పువ్వాడ.
- ఖమ్మం మార్కెట్ అంతర్జాతీయ మార్కెట్ కి చిరునామాగా చేస్తాం..

2లో..



# పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ప్రకంపనలు

- వాయిదాల పర్వంపై బీఆర్ఎస్ మండిపాటు
- విజయ్ చౌక్ లో నినాదాలు చేస్తూ ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎంపీల ధర్నా
- జేపీసీకి నామ నాగేశ్వరరావు డిమాండ్
- ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న కేంద్రం
- ప్రతిపక్ష పాత్రనూ పోషిస్తున్న కేంద్రం
- ప్రతి పక్ష నాయకులపైకి దర్యాప్తు సంస్థలను ఉసి గొల్పుతున్న కేంద్రం
- ప్రజలంతా కేంద్రం దుర్నీతిని గమనిస్తున్నారు
- కేంద్రానికి తగిన గుణపాఠం ఖాయం
- విజయ్ చౌక్ ధర్నాలో లోక్ సభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు ధ్వజం

2లో..

ఖమ్మంప్రతినిధి, మార్చి 20(విజయంన్యూస్):

అదానీ - హిడెన్ బర్గ్ అంశంపై బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. బీఆర్ఎస్, విపక్ష పార్టీల ఆందోళనతో ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. బీఆర్ఎస్ ఇస్తున్న వాయిదా తీర్మాణాలను తిరస్కరిస్తూ ఉభయ సభలను వాయిదా వేసుకుంటూ పోతుండడం పట్ల సర్వత్రా నిరసన వెల్లువ కొనసాగుతోంది. కేంద్రం తీరుపై బీఆర్ఎస్ మండిపడుతోంది.అదానీ అంశంపై సత్వరమే సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎంపీలు ప్లకార్డులతో దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు

# పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ప్రకంపనలు

**మొదటి పేజీ తరువాయి..**

చేస్తూ పార్లమెంట్ నుంచి నడుచుకుంటూ వెళ్లి విజయ్ చౌక్ లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మోదీ డౌన్ డౌన్... కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వం నశించాలి... అదానీ అంశంపై జేపీసీ వేయాలి.. ప్రజాస్వామ్య విలువలు కాపాడలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే అదానీ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు పార్లమెంట్ ను తనంతట తానే వాయిదా వేసుకుంటూపోతూ మాట్లాడకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని ధ్వజమెత్తారు .స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇటువంటి పర్ణిస్థితిని ఎన్నడూ చూడలేదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులమంతా నిత్యం పార్లమెంట్ లోపల, బయట ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు శాంతియుతంగా ప్రజా ప్రాధాన్యత కలిగిన అంశంపై ఆందోళన చేస్తున్నా కేంద్రం నిస్సిగ్గుగా వ్యవహరిస్తూ ప్రజలకు జవాబు చెప్పకుండా మోహం చాటేస్తుండడం దారుణమన్నారు. పార్లమెంట్ లో అధికార పక్ష ఎంపీలే పార్లమెంట్ ను వాయిదా వేయాలని కోరుతున్నారని, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతిపక్షాల



ఆందోళనలను పట్టించుకోకుండా సభను వాయిదా వేస్తూ తానే ప్రతిపక్ష పాత్రను కూడా పోషిస్తున్న వింత పరిస్థితి పార్లమెంట్ లో ఉందని నామ పేర్కొన్నారు. ఒక వైపు దర్యాప్తు సంస్థలను ప్రతి పక్ష పార్టీల నాయకులపై ఉసి కొల్పుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని దుయ్యబటారు. కేంద్రం దుర్నీతిని దేశ ప్రజలంతా గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వారికి ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారని స్పష్టం చేశారు. అదానీ అంశంపై జేపీసీ వేయాలని పార్లమెంట్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రతిపక్షాలను సభల్లో నోరు తెరవనీయకుండా సభలను వాయిదా వేస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందన్నారు. కోట్లా ది మంది ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బు ను ఎల్ఐసి , ఎస్బీఐ , తదితర బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో దాచుకున్నారని, ఇప్పుడు ప్రజల డబ్బుకు భద్రత కరువైందని, ఈ అంశంపై చర్చించాలని కోరుతూ నిత్యం వాయిదా తీర్మానాలు ఇస్తున్నా ప్రతి సారి తిరస్కరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా అదానీ -హిడెన్ బర్గ్ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీనీ లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించి, వాస్తవాలు ప్రజల ముందుంచాలని నామ డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన శాస్తి చేయడం తథ్యమని నామ పేర్కొన్నారు. ఈ ధర్నాలో పార్టీ పార్లమెంటరీ నాయకులు కే.కేశవరావు, పార్టీ ఎంపీలంతా పాల్గొన్నారు. కాగా అదానీ అంశంపై సోమవారం కూడా పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. ప్రతిపక్ష విపక్ష ఎంపీలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జేపీసీకి డిమాండ్ చేయడంతో తొలుత సభలను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. మళ్ళీ 2 గంటలకు సభ సమావేశం కాగానే అదే పరిస్థితి తలెత్తడంతో ఉభయ సభలను మంగళవారానికి వాయిదా వేశారు.

# శ్రీరామ నవమి ఏర్పాట్లపై మంత్రి పువ్వాడ సమీక్ష..



**మొదటి పేజీ తరువాయి..**

వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, ఫైర్, రెవెన్యూ, ఎండోమెంట్ సంభందిత శాఖల అధికారులు, ఆలయ అర్చకులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 30న జరగనున్న రాములవారి కల్యాణం, 31న పుష్కర పట్టాభిషేకం నేపథ్యంలో ఇప్పటి వరకు చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ ను ఆయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ మహోత్సవంకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ వివరించారు. ఇప్పటి వరకు 200 క్వింటాల తలంబ్రాలు, ప్రతి ఒక్కరూ కళ్యాణం తిలకించేందుకు 6 భారీ ఎల్సీడీ లు, తెప్పోత్సవం వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డు, 200 మంది స్విమ్మర్లు, 135 వివిధ రకాల బోట్స్, ఎక్కడికక్కడ తగు సిబ్బంది, సిబ్బంది వారి విధులకు అనుగుణంగా జాకెట్స్, 75 శాతం వసతి సౌకర్యాలు, పబ్లిక్ టాయిలెట్స్, విద్యుత్ దీపాలు, 4 ఫైర్ ఇంజన్లు, సిగ్నల్ ఇబ్బంది లేకుండా క్షుణ్ణమైన సమాచారం కోసం 30 ప్రత్యేక హ్యాండ్ సెట్స్ తదితర ఎర్పాటు చేశామన్నారు. భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు డీపీఆర్వో అధ్వర్యంలో 25 సమాచార కేంద్రాలు ఎర్పాటు చేస్తామని, అందులో వేదిక పూర్తి మ్యాఫ్, కళ్యాణం వివరాలు, సమయంతో కూడిన 25 వేలు కరపత్రలు ముద్రిస్తున్నామని, ప్రతి కేంద్రంలో వెయ్యి కరపత్రాలు ఉంచుతామని పేర్కొన్నారు. సీతారామ కళ్యాణమహోత్సవాన్ని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చే అశేష భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని మంత్రి పువ్వాడ అజయ్ పేర్కొన్నారు. ఈ సారి లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున స్వామివారి ప్రసాద లడ్డూలను అధిక సంఖ్యలో పెంచి, వవిరివిగా కౌంటర్ లను ఎర్పాటు చేసి భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక వసతి, మరుగుదొడ్లు, ఉచిత వైద్యశిభిరాలను ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాంగణాలు దూర ప్రాంతాలలో కాకుండా సాధ్యమైనంత దెగ్గరగా ఉండేలా చూడాలని సూచించారు. భక్తుల కోరిక మేరకు తలంబ్రాలు విరివిగా అందుబాటులా ఉండేలా ఎక్కువ కేంద్రాలు ఎర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, కళ్యాణంకు వచ్చే భక్తులు వేసవి తాపానికి గురై అనారోగ్యం పాలు కాకుండా బ్లీచింగ్ ను ఎప్పటికప్పుడు వెదజల్లుతు పరిశుభ్రత పాటిస్తూ,ఓఆర్ఎస్, మజ్జిగ, వాటర్ ప్యాకెట్స్ ను అందుబాటులో ఉంచి ఉచితంగా అందించాలని అన్నారు. ప్రత్యక్షంగా స్వామి వారి కళ్యాణంను తిలకించేందుకు రాలేని వారికోసం వారధి గా ఉన్న మీడియా కు ప్రత్యేక విభాగంను ఎర్పాటు చేసి ప్రసార సదుపాయాలు కల్పించాలన్నారు. భక్తులు సులువుగా కల్యాణ ప్రాంగణంకు చేరుకునేలా ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఎర్పాటు చేయాలన్నారు. తలంబ్రాల వద్ద తొక్కిసలాట లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కళ్యాణంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఉద్యోగికి వారి విధులు ముగించుకున్నాక ప్రత్యేకంగా తలంబ్రాలు అందజేయాలని ఆలయ ఈఓ ను మంత్రి పువ్వాడ అదేశించారు. అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీమ్స్ అప్రమత్తంగా ఉండాలని, మంటలను ఆర్పే పరికరాలు, ఫైర్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆలయంలో కల్యాణ మంటపాలకు రంగులు అద్ది మెరుగులు దిద్దాలన్నారు. నిర్దేశించిన పనులన్నీ 28వ తేదీ కల్లా శ్రీరామ నవమి పనులు పూర్తచేయాలని, మిథిలా స్టేడియం స్వామివారి కళ్యాణ మండపం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాల ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల తాకిడి అధికంగా ఉండనున్న నేపథ్యంలో అవసరమైతే సీఆర్పీఎఫ్ బలగాలను వినియోగించుకోవాలని, వరంగల్, ఖమ్మం జిల్లా పోలీసులను కూడా వినియోగించుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే పొడెం వీరయ్య, జెడ్ పి చైర్మన్ కొరం కనకయ్య, జిల్లా ఎస్పీ వినీత్, అదనపు వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.



# ఖమ్మం మార్కెట్‌లో మిర్చికి రికార్డు స్థాయి ధర

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో తేజ రకం కొత్త మిర్చికి రికార్డు స్థాయిలో ధర పలికింది. ఖమ్మం మార్కెట్ చరిత్రలో అత్యధికంగా క్వింటాల్ మిర్చికి రూ. 25,550 పలకడం ఇదే ప్రథమం. ఖమ్మం మార్కెట్ ను అంతర్జాతీయ మార్కెట్ కు చిరునామాగా తీర్చిదిద్దుతామని చిల్లీస్ కు హబ్ గా చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మం వ్యవసాయ మిర్చి మార్కెట్ నందు నిర్వహించిన జెండా పాటలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని జెండా పట్టి ధర నిర్ణయించారు. ముందుగా 17వేల వద్ద ప్రారంభమైన జెండా పాట క్వింటా రూ. 25,550కు పలికడంతో అక్కడ ఆ పాటను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. తెలంగాణ ప్రభుత్వంలో ఖమ్మం మిర్చి మార్కెట్ లో రికార్డు స్థాయిలో ధర పలికింది అని పేర్కొన్నారు. కొన్ని క్వింటాలే కాదు...రైతులు పండించిన ప్రతి బస్తాలను కొనుగోలు చేస్తారన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయం లాభసాటిగా మారిందని, మనం పండించే మిర్చి అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందన్నారు. ఖమ్మంలో చైనా దేశం మిర్చి కంపెనీలు ఖమ్మంలో ఎర్పాటు చేసి చైనా కి క్వాలిటీ మిర్చి ఎగుమతి చేస్తున్నామన్నరు. మిర్చి ఘట్ కంటే రైతుల మీద ప్రేమ ఎక్కువ అని, అందుకే రైతుల ప్రయోజనాలు ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరమేయర్ పూనకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్, కార్పోరేటర్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్నిక్రిష్ణారావు, నాయకులు, అధికారులు హాజరైయ్యారు.



# పేదల కుటుంబాలకు ఆసరగా

**మొదటి పేజీ తరువాయి..**

బాధావత్ బీనా,కందుకూరి సోమయ్య కిష్టాపురం దోతుల సుశీల చేగొమ్మ దూదిమాట్ల ఎల్లయ్య,కొండ హనుమంతు తురకగూడెం బుర్ర మల్లయ్య కూసుమంచి మక్కపల్లి రామకృష్ణ,అడెపు ధర్గయ్య,అంబటి రంగమ్మ,కొత్తూరు వెంకటేశ్వర్లు చారి ముత్యాలగూడెం మోగిలి కోటయ్య,బోళ్ల కోటయ్య,పేరెల్లి సాయి గారి కుమారుడు నర్సింహులగూడెం పిల్లి బుచ్చిరాములు జీళ్ళచెరువు నగునూరి పొట్టయ్య,గోపి లక్ష్మీ,గుగ్గిల జయమ్మ,మదూరి జగమ్మ గోపాలరావుపేట కుమ్మరి కుంట్ల వెంకులు,అప్పయ్య గారి కుటుంబాలను పరామర్శించి,ఓదార్చి,మనో ధైర్యాన్ని కల్పించారు.

## తల్లి, కుమారుని మృతదేహాలను చూసి చెలించిపోయిన కందాళ విజయమ్మ

పొన్నేకల్ సమీపంలో జరిగిన యాక్సిడెంట్ లో మృతి చెందిన కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన పల్లేబోయిన ఉప్పలరాజ్,కాంతమ్మ భౌతికకాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,దహన సంస్కరణల నిమిత్తం రూ. 20,000ల ఆర్థిక సహాయాన్ని పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ అందజేశారు.



# బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయండి

**జిల్లా ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించిన పార్టీ ఇంఛార్జి ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, మంత్రి పువ్వాడ.**

(భద్రాద్రికొత్తగూడెం-విజయం న్యూస్)

బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలు, సమ్మేళనాలు విజయవంతం చేయలని కోరుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెరాస కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధ్వర్యంలో జిల్లా ఇంఛార్జి ఎమ్మెల్సీ టీ.భాను ప్రసాద్ జిల్లా ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల పరిధిలో నిర్వహించే ఆత్మీయసమ్మేళనాల బాధ్యతలను ఎమ్మెల్యేలు ప్రతిష్టాత్మంగా తీసుకోవాలని, ప్రతి పది గ్రామాలను ఒక యూనిట్‌గా తీసుకొని పార్టీ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలన్నరు. పార్టీ పటిష్టం కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉండి రాజకీయంగా వారికి భరోసానివ్వడానికే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించనున్నామని, రానున్న ఎన్నికలకు కార్యకర్తలను సమాయత్తం చేయడంతోపాటు ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ ప్రచారం చేసేలా దిశానిర్దేశం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం కోసం కార్యకర్తల అభిప్రాయాలు, మనోభావాలను పంచుకునేందుకే ఈ ఆత్మీయ సమ్మేళనాలను ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగ కాంతారావు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర్లు, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, జెడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, మాజి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ ఉన్నారు.



# రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి

**ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కూరపాటి**

(ఖమ్మం-విజయం న్యూస్)

ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం రఘునాథపాలెం మండలం రజబు అలీ నగర్ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు పాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రాలు సభ్యత్వ నమోదు చేపట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ద్వారానే గ్రామాలలో పేద ప్రజలందరికీ కూడు గూడు గుడ్డ కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ ఎన్టీ రామారావు దే నన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎనలేని అభివృద్ధిని సాధించి ఈరోజు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పదాన నడుస్తున్నదంటే అది చంద్రబాబు నాయుడు ముందు చూపుతో అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా సీతయ్య, ఖమ్మం నగర కోఆర్డినేటర్ వడ్డం విజయ్, ఎర్నం జేమ్స్, రఘునాథపాలెం మండల కోఆర్డినేటర్ కటిక నారాయణ, పాలెపు సత్యనారాయణ, బానోత్ కొండలు, బోడ శివ, గ్రామ టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**తడిసిన, కిందపడిన పంటలను పరిశీలించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నేతలు**

(ముదిగొండ/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని, ప్రతి ఎకరాకు రూ.50వేలను నష్టపరిహారంగా రైతులకు తక్షణమే అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్ తెలిపారు. సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క ఆదేశానుసారం ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లూరి భద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ముదిగొండ మండలంలోని చిరుమర్రి, మల్లన్నపాలెం, పమ్మి గ్రామాలలో అకాలవర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపిసిసి సభ్యులు పాలేరు నియోజకవర్గం నాయకులు రాయల నాగేశ్వరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిగొండ మండలంలోని సుమరుగా 30వేల ఎకరాలో మొక్కజొన్న పంటలను సాగు చేయగా, సాగు చేసిన రైతాంగం లో 80% శాతం కౌలు రైతులే ఉన్నారని, కౌలు రైతుకు బ్యాంకు నుండి రుణ సదుపాయం కానీ,రైతు బంధు సహాయం కానీ, విత్తనాలు సబ్సిడీ గాని లేకపోవడం వల్ల రైతులు అప్పులు తీసుకొచ్చి పంటలను సాగు చేశారని అన్నారు.

ఎక్కువగా కౌలు రైతులు నష్ట పొయ్యారని, ఆ రైతులను తక్షణమే ఆదుకునే విషయంలో ప్రభుత్వం చోరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా మొత్తం ప్రతి పక్ష పార్టీ అయిన కాంగ్రెస్ రైతుల పక్షాన క్రింద పడిపోయిన మొక్కజొన్న పైరు ను పొలాలను పరిశీలించి రెండు రోజులు అయినా గాని జిల్లాలో ఉన్న మంత్రి కానీ,అధికార పార్టీకి సంబంధించిన నాయకులు గానీ, అదికారులు గాని ,పొలాల్లోకి వెళ్లి పరిశీలించకపోవడం



పట్టించుకోకపోవడం చాలా బాధాకర విషయమన్నారు. వ్యవసాయ రెవిన్యూ అధికార యంత్రాంగం తక్షణమే వచ్చి మొక్క జొన్న పైరును పరిశీలించి రైతులకు నష్ట పరిహారంగా ఇన్పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న రైతులను మంత్రి పరిశీలించి రైతులకు నష్టపరిహారంగా ఇన్పుట్ సబ్సిడీ ద్వారా ఇప్పించాలని కౌలు రైతులు డిమాండ్ చేస్తున్నారు. వర్షం కురిసిన అకాల వర్షంతో మండలంలో సుమారు నాలుగు నుంచి 8000 ఎకరాలు నేలమట్టమయ్యాయి. దీనివల్ల పంట చేసినా రైతాంగము కౌలు రైతలకు ఎకరంకు రూ.30వేలు నష్టం జరిగిందన్నారు. కావున ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి మొక్కజొన్న పంటకు రూ.40 వేలు, కౌలు రైతులకి రూ.50 వేలు ఎకరానికి ఇన్పుట్ సబ్సిడీ మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని కాపాడుకునేదని, ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ,రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నష్టపోయిన రైతంగాన్ని ఎందుకు కాపాడటం లేదన్నారు.ఈ రెండు పార్టీలు అధికారం కు వచ్చిన తర్వాత గతంలో రాసిన పరిహారాన్ని రైతులకు ఇప్పటివరకు ఇవ్వలేదు. పెద్ద ఎత్తున రైతుల పక్షాన నిరసనలు ,ధర్నాలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ, రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలు చేసి రైతులను ఆదుకునే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో తాటికొండ రమేష్, సామినేని శంబయ్య,పసుపులేటి దేవేంద్రం, పందిరి అంజయ్య, బుల్లెట్ బాబు, బిచ్చాల బిక్షం, చెరుకుపల్లి రాంబాబు, ధర్మానాయక్, పిల్లుట్ల రాఘవ, జెట్టి వినోద్, చిలకల రామకృష్ణ, మండేపూడి ఆనందరావు, కోయ ధనమూర్తి, జంపాల కోటేశ్వరరావు, షేక్ నాగుల్ మీరా, మీగడ నాగేశ్వరరావు, రాయబారపు శంకర్, చిన్న పంగు శివ, రాయబారపు వీరబాబు, తాళ్ల శ్రీను, ఉమారావు, బిచ్చాల అనంత రాములు తదితరులు పాల్గొన్నారు..

ఖాళీల వివరాలు :

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొ రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436

## విషజ్వరాలకు ఆయుర్వేద ఆయుష్ 64 మాత్రలు పంపిణీ

**మణుగూరు, మార్చి 20, (విజయం న్యూస్)**



మండల పరిధిలోని అమెర్ధ గ్రామంలో గత కొన్నిరోజులుగా విషజ్వరాలు ప్రభలుతుండడంతో మండల కేంద్రము లో ఉన్నటువంటి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ జి అరుణ ఆధ్వర్యంలో సోమవారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆమెర్ధ గ్రామప్రజలకు ఆయుష్ 64 మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ జి.అరుణ మాట్లాడుతూ ఆయుష్ 64 మాత్రల వలన జ్వరం వచ్చిన వారికి తగ్గుముఖం పడుతుందని, జ్వరం వచ్చి తగ్గిన తరువాత కలిగే శారిరక ఇబ్బందుల నుండి కోలుకునేల చేసి వ్యాధి క్షమత్వశక్తిని పెంపొందించేలా చేస్తుందని అన్నారు. జ్వరం రాని వారు కూడా ఉపయోగించుట వలన వారిలో వ్యాధిక్షమత్వ శక్తి పెంపొందిచుకొనవచ్చని వివరించారు. విషజ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణ మార్పులకు అనుగుణంగా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, గృహ వైద్య చిట్కాలు గురించి ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ఆయుష్ స్టాఫ్ జి రాధిక, ఏఎన్ఎం శైలజ, ఆశ కార్యకర్త కిరణ్ కుమారీ, సెక్రటరీ అనూష, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం..

**- ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని శాఖలలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు**

**- దశల వారీగా అన్ని విభాగాలకు విస్తారిస్తం..మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

మారిన జీవన విధానం, పెరిగిన ఒత్తిడితో ప్రజలు ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నా నేపద్యంలో అత్యవసర సమయాల్లో చేపట్టే సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు అన్నారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో డీఎంఅండ్ హెచ్వో శిరీష అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీపీఆర్ అవగాహన కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన అధికారులు, సిబ్బందికి సీపీఆర్ చేసే విధానాన్ని వైద్యులు చేసి చూపించారు. అనంతరం మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మారిన ఆహార అలవాట్లు, జీవన విధానంలో అనేక మార్పులు చోటు చేసుకోవడంతో వయసుతో సంబంధం లేకుండా పెరిగినప్రధానంగా, చిన్నా పెద్ద తేడా లేకుండా గుండె పోటుతో ఉన్నట్టుండి కుప్పకూలిపోతున్నారన్నారు. అలాంటి సమయంలో వారిని కాపాడేందుకు ఒకే ఒక్క పరిష్కారం సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) ఎంతో ప్రయోజనకరం అని, ఈ పద్ధతిని అనుసరించి గుండె లయను సాధారణ స్థాయికి తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ఛాతి ఎడమ భాగంపై చేతులతో ఒత్తిడి పెంచి కృత్రిమ శ్వాస అందించడం ద్వారా ప్రాణం పోసే అవకాశం ఉండడంతో ఈ విధానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందుకోసం జిల్లాలో విడతల వారీగా వైద్య అరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర విభాగాలైన మెడికల్, పోలీస్, మున్సిపల్, శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి, ఆ తర్వాత



విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఉరుకులు, పరుగుల జీవనం.. మారుతున్న ఆహారం, పరిస్థితుల కారణంగా అనేక మంది గుండెపోటుకు గురవుతున్నారని, వయస్సుతో సంబంధం లేకుండా సడెన్ కార్డియాక్ అరెస్ట్‌కు గురై ఉన్నచోటే కుప్పకూలిపోతున్నారని, ఇలాంటి పరిస్థితిలో వెంటనే సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం

**- రైతు పంటకు గిట్టుబాటు ధర**

**- రైతుకు పెట్టుబడికి ఎకరాకు 15000 ఆర్థిక సహాయం**

**- కాంగ్రెస్ ప్రభుత్వంలోకి రాగానే 500 లకే గ్యాస్ సిలిండర్**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

20వ రోజు సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలంలో కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడోయాత్ర లో భాగంగా ఏఐసీసీ సభ్యులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ లచ్చన్నగూడెం, చిన్న మల్లేల గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై చేయి చేయి కలుపుతూ ప్రతి గడపను తట్టుతూ అడుగు ముందుకేస్తున్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సంభాని గారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారు అని బిఆర్ఎస్ పై మాజీమంత్రి సంభాని విరుచుకుపడ్డారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని... డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని , రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారు, అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ప్రభుత్వ అక్రమాలుతో నోటిఫికేషన్లు రద్దు చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇకపై మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్



నిర్వర్తిస్తుందని తెలియజేస్తూ, ప్రజాసమస్యలను తెలుసుకుంటూ వారి కష్టాలకు భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో రాబోయేది రైతురాజ్యమని, ఉత్సాహం నింపారు, బానిసలుగా బతుకుతున్న ప్రజల బతుకులు మారే రోజులు ఆసన్నమైందని ప్రజలతో తేల్చి చెప్పారు. నియంత్రత్వ, అవినీతి పాలన అంతమొందించే సమయం ఆసన్నమైందని ఇక కొద్ది రోజులు సమయం మాత్రమే ఉందని వచ్చేది కాంగ్రెస్ రాజ్యమేనని భరోసానిచ్చారు. బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు కష్టాల్లో ఉన్నారని ప్రభుత్వ నిర్లక్ష్యంతో సంక్షేమ పథకాలు అమలు కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సంభాని చంద్రశేఖర్ గారు ప్రతి గడప గడపకు తిరుగుతూ భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వస్తుంది అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలియజేశారు. టిఆర్ఎస్ పాలనతో విసుగు చెందిన ప్రజల కష్టాలను తెలుసుకుంటూ యాత్రలో ముందుకు సాగుతుండగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి రావుల పుల్లారావు, సర్పంచ్ ప్రేమలత సర్పంచ్, యూత్ కాంగ్రెస్ ఇజ్జగాని మధు, కోట సత్యనారాయణ,లాజర్, తుమ్మూరు లక్ష్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సత్యనారాయణ, తోండపు నరసింహా రావు కందిమళ్ళ వెంకటేశ్వరరావు, పుచ్చకాయల రాజేశ్వరరావు, మామునురి రామకృష్ణ, వెలిగినేని రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, అశోక్, గజ్జెల్లి శ్రీను, శివ, పోతురాజు నరేంద్ర ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీఎస్పీఎస్ సి పేపర్ లీకేజీ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

స్థానిక బిసి, ఎస్సి ,ఎస్టి, మైనారిటీ, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో టిఎస్పిఎస్సి పేపర్ లీకేజ్ వ్యవహారంపై ఐక్యవేదిక నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి ఏ ఒక్క పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించలేదు. అన్ని పరీక్షలు తమకు అనుకూలంగా, ఇస్తానుసారంగా సన్నిహిత వ్యక్తులచే ప్రభావితం చేసి, గతంలో ఇంటర్మీడియట్ పరీక్షలను గ్లోబరీనా అనే సంస్థకు, కేటీఆర్ కు అత్యంత సన్నిహితంగా ఉన్నటువంటి సంస్థకు కట్టబెట్టడం వలన చాలామంది పిల్లలు ఆత్మహత్యలు చేసుకున్నారు. అలాగే సింగరేణి కంపెనీ నియామకాలలో భారీ ఎత్తున అవకతవకలు జరగటం వలన నిజమైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. మొన్న పోలీసు పరీక్షలలో కూడా ఇలాంటి అవకతవకలే జరిగాయి. టిఎస్పిఎస్స సి గ్రూప్ వన్ ఎగ్జామ్ కేటీఆర్ కు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిచే పేపర్ లీక్ కాబడి చాలామంది విద్యార్థిని విద్యార్థులకు ఘోరమైన నష్టం జరిగింది. ఈ విషయంపై వివిధ రకాల ప్రజా సంఘాలు, కుల సంఘాలు, పార్టీలు ఆందోళన చేయటం వలన కంటి తుడుపు చర్యగా ప్రభుత్వం గ్రూప్ వన్ పరీక్షను రద్దు చేసింది. కేవలం పరీక్షను రద్దు చేయడం వలన ఈ యొక్క అవకతవకలను ఎలా సరి చేస్తారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే టీఎస్పీఎస్సీ సి బోర్డుని రద్దుచేసి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి మరో మారు ఇలాంటి అవకతవకలు జరక్కుండా, తల్లిదండ్రుల ను మానసిక శోభకు గురి చేయకుండా, పిల్లల భవిష్యత్తును అంధకారం చేయకుండా చూడవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. టీఎస్పీఎస్స సి గ్రూప్ వన్ పరీక్ష లీకేజ్ వ్యవహారాన్ని హైకోర్టు సిట్టింగ్ జడ్జి చే సమగ్ర విచారణ జరిపించి విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో బిసి ,ఎస్సి ,ఎస్టి, మైనారిటీ ప్రజాసంఘాల ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్స్ షేక్ మస్తాన్ వల్లెపు సోమరాజు , బాసాటి హనుమంతరావు, మెట్టు వెంకటేశ్వర్లు, ,మాల మహానాడు నాయకులు దాసరి శ్రీనివాస్, అడపా ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ నాయక్, వినోద్ నాయక్ ,డాక్టర్ దిలీప్ కుమార్, స్వాతి, అన్నపూర్ణ, దొడ్డ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**మణుగూరు, మార్చి 20, (విజయ న్యూస్)**



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు సోమవారం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని రామచంద్రపురం, మల్లెలమడుగు గ్రామాలకు చెందిన మద్ది ప్రభాకర్ రూ 18,000, బక్కయ్య రూ 56,000, పొడిశెట్టి అనిల్ రూ 48,000 కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లరెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,సూదిరెడ్డి గోపి రెడ్డి, చిలకా వెంకటరామయ్య, మొగిళ్ల వీరారెడ్డి, మేడవరపు సుదీర్, మల్లెలమడుగు సర్పంచ్ కోడి కృష్ణవేణి, రామచంద్రపురం సర్పంచ్ కాక అశోక్, మల్లెలమడుగు ఉప సర్పంచ్ చావా వీర రాఘవులు,మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రెముచ్చు వెంకటరమణ, మండల నాయకులు కృష్ణ, జావీద్ పాల్గొన్నారు.

# రవాణా శాఖకు పెరిగిన ఆదాయం..

**- ఆదాయ వనరుల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి పువ్వాడ**

**- ఎప్పటికప్పుడు అధికారులకు తగు సలహాలు, సూచనలు చేసిన మంత్రి.. శాఖ అధికారులకు అభినందనలు**

**- మంత్రి పువ్వాడను మర్యాద పూర్వకంగా కలిసిన ఖమ్మం రవాణా అధికారులు**

**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

రాష్ట్ర రవాణా శాఖ ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఆదాయం ఆర్జించింది.. ఈ ఏడాది ఇప్పటికే రూ.6055 కోట్ల ఆదాయాన్ని పొందింది. ఇది గత ఏడాదితో పోలిస్తే రూ.2309 కోట్లు అధికం. అయితే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చితో ముగియనున్న దృష్ట్యా మొత్తంగా రూ.6285 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉందని రవాణా శాఖ అధికారులు భావిస్తున్నారు. రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్ ఆ శాఖలో ఇప్పటికే చేసిన



సమూలమైన మార్పులను చేపట్టారు. వినియోగదారులకు మెరుగైన సేవలను ఆన్లైన్ ద్వారా పూర్తి పారదర్శకంగా చేపట్టి ఆయా సేవలను నేటి వరకు విజయవంతంగా కొనసాగిస్తుండటం పట్ల వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు అధికారులకు తగు సలహాలు, సూచనలు ఇస్తూ శాఖను మరింత బలోపేతం చేశారు. ఈ ఏడాది అదనంగా రూ.2314 కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నందని ఇదే ఒరవడి కొనసాగించాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్టీవో కిషన్ రావు,ఏఎంవీఐ వర ప్రసాద్ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభినందించారు.

# కంటి వెలుగు పథకం ప్రారంభించిన సర్పంచ్ ఏనికి ప్రసాద్..

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 20(విజయం న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో గల మణుగూరు మండలంలో గల కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు పథకం ద్వారా కంటి పరీక్షలనుప్రారంభించు కున్నందుకు ఎంతో సంతోషిస్తున్నానని, తెలంగాణలోని అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు ఏ కంటి సమస్య ఉన్నవారైనా నివారణ మార్గాలను అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోకి తీసుకువచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి నా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూన్నాను, కూనవరం గ్రామంలో కంటి సమస్యతో బాధపడుతున్నటు వంటి ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క కంటి వెలుగుపథకాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కంటి వెలుగు కార్యక్రమం రెండు నెలల వరకు కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, పీవీ కాలనీ ఏరియాలలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అందరు కూడా ఈ యొక్క కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోగలరని కోరారు. జిల్లా ఎంపీటీసీ ఫోరం ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు మాట్లాడుతూ...... సీఎం కేసీఆర్ ఆదేశాల ప్రకారం



తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలోప్రవేశపెట్టిన అటువంటి ఈ కంటి వెలుగు పథకం పేదలకు వరం లాంటిదని, కంటి పరీక్షలు చేయించుకొని కళ్ల అద్దాలుతీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కాలనీ ఎంపీటీసీ సభ్యురాలు మచ్చ సమ్మక్క, వార్డు మెంబర్లు బర్ల శ్వేతన్, సమ్మయ్య, వంక సూరయ్య, పివి కాలనీ ఏరియా హాస్పిటల్ డాక్టర్ డి వి ఎస్ దినేష్ కుమార్, కంటి డాక్టర్ దివ్య, ఆపరేటర్ ఎస్ కే సీమా, కూనవరం ఏఎన్ఎంలు లక్ష్మి,పగిడమ్మ, ఆశ కార్యకర్తలు వై నరసమ్మ, కె విజయ కుమారి, ఎం కృష్ణకుమారి, పీ సమ్మక్క, వి రమాదేవి, మణుగూరు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మడి వీరన్న బాబు, కూనవరం గ్రామపంచాయతీ బీసీ సంఘం అధ్యక్షులు బత్తులనాగేశ్వరరావు, కూనవరం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంకా అర్జున్ రావు, లియాకత్, ముసా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ..

**బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత చేతుల మీదుగా సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**పినపాక- మార్చి 20 (విజయం న్యూస్)**

పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు బూర్గంపాడు మండలంలో బాధితుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆందించటం జరిగింది, ఈ కార్యక్రమం లో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డ్ శ్రీ లత మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ప్రాణప్రాయ స్థితి లో ఉన్న వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి కింద చికిత్స కు తగిన సహాయం బాధితులకు ఆందిస్తుందని అన్నారు, నిరుపేదల సంక్షేమం కోసం పూర్తి భరోసా కాల్పిస్తుందని అన్నారు,అర్హులైన ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఉప్పుసాక కి చెందిన పి సితారములు కి రూ30000 వేలు, నకిరిపేట కు చెందిన బి వీరన్న కి రూ 20,000 వేలు, కొమ్ము్నకిరిపేట కి చెందిన బి బాలకృష్ణ కి రూ60,000 వేలు, బూర్గంపహాడ్ కి చెందిన కే లింగ చారి కి రూ60,000 వేలు, మొరంపల్లిబంజార కి చెందిన వై ముత్తయ్య కి రూ15,000 వేలు, సోంపల్లి కి చెందిన కే శ్రీరాములు కి రూ24,000 వేలు, నాగినేనిప్రోలు కి చెందిన లావణ్య కి రూ26,000 వేలు, చెక్కులను అందజేయటం జరిగింది, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ,బూర్గంపహాడ్ మండల యూత్ ప్రెసిడెంట్ గోనెని , స్థానిక పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామాకమిటి అధ్యక్షులు, వార్డ్ నెంబర్లు, బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు, స్థానిక గ్రామపెద్దలు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 24న కలెక్టరేట్ వద్ద జరిగే ఉపాధ్యాయులు ధర్నాను విజయవంతం చేయండి

**టిపిటిఎఫ్**

**కామేపల్లి మార్చి20(విజయం న్యూస్)**

ఉపాధ్యాయులు పెండింగ్ ఆర్థిక బిల్లుల విడుదల చేయాలని కోరుతూ..నిమిత్తం ఈనెల 24 ను కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్నధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలి అని టి పి టి ఎఫ్. జిల్లా కార్యదర్శి వి శ్యాంసుందర్ రాష్ట్ర కౌన్సిలర్ వై పద్మ పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల ఆర్థిక బిల్లులు జిపిఎఫ్ ఎపిజిఎల్ఐ రియంబర్స్మెంట్ఇతర బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు కారేపల్లి కామేపల్లి మండలాల సంయుక్త సమావేశంలో వారు మాట్లాడుతూ..ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న ఆర్థిక బిల్లుల నిధులు విడుదల చేయాలని ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని ఎయిడెడ్ సిబ్బంది అధ్యాపకు ల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి కారేపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్ మున్వర్ జి వెంకటేశ్వర్లు హరీష్ పాల్గొన్నారు.

# క్యూ న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నాం..

**ములుగు/నూగురు వెంకటాపురం/ మార్చి 20(విజయం న్యూస్):**



ఫిర్జాదిగూడలోని క్యూ న్యూస్ కార్యాలయంపై, సిబ్బందిపై కొందరు దుండగులు ఆదివారం దాడి చేయడాన్ని మున్నూరు కాపు సంఘం భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షుడు, వెంకటాపురం మండల అధ్యక్షుడు ధనపనేని వెంకటేశ్వర్లు, జక్కుల శ్యామ్ పటేల్ తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి దాసరి నారాయణ పటేల్ అధ్యక్షతన సోమవారం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారిరువురు సంయుక్తంగా మాట్లాడారు. నిత్యం ప్రజల పక్షాన గర్జించే గొంతుక తీన్మార్ మల్లన్న అన్నారు. గతంలో కూడా ఈ దాడులు జరగగా అధికారులు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. వాస్తవాలను ప్రజల చెంతకు చేర్చే క్యూ న్యూస్ పై దాడి చేయటం శోచనీయం అన్నారు. మల్లన్నకు, సిబ్బందికి ఎటువంటి ప్రమాదం జరగకుండ ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు జరగడం ఏంటని ప్రశ్నించారు. ప్రజస్వామ్య వాదులందరు ఇటువంటి ఘటనలను ఖండించాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

vijayam_daily
vijayam_telugu
vijayam_news
విజయం

# ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ విద్యనందిస్తాం

## - మనఊరు-మనబడి పథకం వల్ల పాఠశాలలు అభివద్ధి చెందుతున్నాయి
## - పల్లె దవఖానాలతో ప్రజలకు మెరుగైన వైద్యం
## - ప్రొద్దుటూరులో పల్లెదవఖానాను ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**చింతకాని/ఖమ్మం, మార్చి20(విజయం న్యూస్)**

మధిర నియోజకవర్గం చింతకాని మండలం ప్రొద్దుటురు గ్రామంలో రూ.16 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె దవాఖనాను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య పరికరాలను, అన్ని వైద్య సేవలకు సంబంధించిన వైద్యులను అందుబాటులోకి తెచ్చిందన్నారు. నిరంతరం వైద్య సేవలందించడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం "మన ఊరు-మన బడి" కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు త్రాగునీరు, ప్రహరీ గోడ, టాయిలెట్స్, విద్యుత్ పనులు, మేజర్ మైనర్ తదితర అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మౌళిక వసతుల కల్పనతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడం జరిగిదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26,065 ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరుతో పాటు వారు తమ పాఠశాల విద్యను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు వసతులు కల్పిస్తున్నామన్నారు.



ప్రతి పేదవారు ఉన్నత విద్యను ఉచింతగా అభ్యసించి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి పేర్కొన్నారు. దశల వారీగా డిజిటల్ విద్యా విదానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల అభ్యాసన సమార్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకే తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థపై అత్యధికంగా నిధులు వెచ్చించిందన్నారు. దీనిలో భాగంగా "మన ఊరు మనబడి/మన బస్తీ మనబడి పథకాన్ని తీసుకొచ్చి అమలు చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు గ్రామంలో వైద్యం, విద్యకు సంబంధించిన రెండు కార్యక్రమాలు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రొద్దుటూరు గ్రామం పల్లె దవాఖనాలో వైద్య పరకరాలు ఏర్పాటు చేసి మంచి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి వ్యాధులకైనా గ్రామంలోనే వైద్య చికిత్సనందించేందుకు ఎం.బి.బి.ఎస్ డాక్టర్ను నియమించడం జరిగిందన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగపర్చుకొని ఆరోగ్యంపట్ల శ్రద్ధ కనబరాల్చని తెలిపారు. అదేవిధంగా మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. పిల్లలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించినప్పుడు చదువుపై శ్రద్ధ పెరుగుతుందని మంచి సీటింగ్ సౌకర్యం కల్పించినప్పుడు రోజు స్కూలుకు రావాలనే ఆలోచన వస్తుందని విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతుందనిన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో విద్యాభోదనను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలన్నారు. అంతకు ముందు మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో నూతనంగా నిర్మించిన 1000 టన్నుల సామర్థ్యం గల ప్రాథమిక సహకార పరపతి సంఘం గోడౌన్‌ను జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డి.సి.ఎం.ఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జడ్పీటి.సి కిషోర్, ఎం.పి.పి పూర్ణయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా?మాలతి, జిల్లా సహకార శాఖ అధికారి విజయకుమారి, తహశీల్దారు మంగిలాల్, ఎం.పి.డి.ఓ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ - ప్రజా సమస్యల పరిష్కారం

## మఏప్రిల్ 14 నుంచి గ్రామ గ్రామాన జన చైతన్య యాత్రలు
## మ28 నుంచి సన్నాహాక సమావేశాలు
## వివరాలను వెల్లడించిన పోటు ప్రసాద్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు గ్రామ గ్రామాన సిపిఐ జన చైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నేడొక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు తెచ్చే చర్యలకు పాల్పడుతుందని పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టేవిధంగా అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14 నుంచి గ్రామ గ్రామానికి సిపిఐ పేరుతో మోటార్ సైకిల్ యాత్రలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రెండు రోజుల పాటు ఖమ్మంలో జరిగిన సిపిఐ సమావేశాల నిర్ణయాలను సోమవారం జరిగిన సమావేశంలో ఆయన వెల్లడించారు. ఏప్రిల్ 14న సత్తుపల్లిలో మోటార్ సైకిల్ జాతా ప్రారంభమవుతుందని అంబేద్కర్కు నివాళులర్పించిన తర్వాత సభ జరుగుతుందని సభ అనంతరం సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ,




ఏన్కూరులో తొలిరోజు జాతా జరుగుతుందని ప్రసాద్ తెలిపారు. ఖమ్మంజిల్లాలోని 21 మండలాల్లో గ్రామ గ్రామాన జన చైతన్య యాత్రలు నిర్వహిస్తామన్నారు. సత్తుపల్లిలో ప్రారంభమైన యాత్ర ఏప్రిల్ 21న ఖమ్మంలో ముగుస్తుందన్నారు. ప్రజలను సమీకరించేందుకు ఈ నెల 25 నుంచి నియోజక వర్గ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. 25న పాలేరు, సత్తుపల్లి నియోజక వర్గ స్థాయి సమావేశాలు జరుగుతాయన్నారు. 26న వైరా నియోజక వర్గ సమావేశం, 27న మధిర నియోజక వర్గ సమావేశం, 28న ఖమ్మం నియోజక వర్గ సమావేశం జరుగుతుందన్నారు. తెలంగాణలో పాగా వేసేందుకు బిజెపి కుట్రపూరిత చర్యలకు పాల్పడుతుందన్నారు. దేశంలో రెండుసార్లు అధికారం చేపట్టిన బిజెపి ప్రజలను బతకలేని స్థితికి నెట్టివేసిందని, దేశ సంపదను ఒకరిద్దరికి కట్టబెట్టి ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం తెచ్చిపెట్టిన బిజెపి రాష్ట్రంలో ఏదో సాధిస్తామని ప్రగాల్భాలు పలుకుతున్నారని ప్రసాద్ తెలిపారు. వీటన్నింటిని ప్రజలకు వివరిస్తూ యాత్రలు నిర్వహించనున్నట్లు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, సిద్దినేని కర్ణకుమార్, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, జాగర్లమూడి రంజితక్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీకల్లోతు అప్పుల ఊబిలోకి నెట్టిన మోదీ

- దేశం అప్పు రూ.155.8 లక్షల కోట్లు
- విదేశీ అప్పు రూ.7.03 లక్షల కోట్లు
- ఇదేనా ఆర్థిక క్రమశిక్షణ అంటే ?
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం



**ఖమ్మం, మార్చి 20(విజయం న్యూస్):**

మోదీ పాలనలో దేశం పీకల్లోతు అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని లోక్ సభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పుల గురించి తానడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారన్నారు. తన సమాధానంలో కేంద్ర మంత్రి కేంద్రం అప్పులను వివరించారని అన్నారు. కేంద్ర మంత్రి వివరణ చూస్తే దేశాన్ని ఏ స్థాయిలో అప్పుల కుప్పగా మార్చారో స్పష్టమవుతుందన్నారు. ఇంతస్థాయిలో ఏ ప్రధాని ఇంత పెద్ద మొత్తంలో గతంలో అప్పు చేయలేదని నామ పేర్కొన్నారు. మార్చి 31, 2023 నాటికి భారత దేశం మొత్తం అప్పు రూ.155.8 లక్షల కోట్లుగా ఉందని కేంద్ర మంత్రి తాజాగా స్పష్టం చేశారని నామ చెప్పారు. దీనిని బట్టి చూస్తే దేశం పరిస్థితి ఇట్టే అర్థమవుతుందన్నారు. అందులో విదేశీ రుణం రూ. 7.03 లక్షల కోట్ల వరకు ఉండడం దారుణమన్నారు. ఈ లెక్కలు చూస్తే దేశం ఎటుపోతుందో ఆందోళనగా ఉందన్నారు. వివిధ ఆర్థిక సంస్థలు,ఏజెన్సీలు, విదేశాల నుంచి భారీ ఎత్తున అందినకాడికి అప్పులు గుంజుకువచ్చారని అన్నారు. పైగా తెలంగాణ ప్రభుత్వంపై కేంద్రం నిందలు మోపుతుందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ గురించి మాట్లాడే ప్రధాని దేశాన్ని దివాలా తీయించేలా అప్పులు ఎలా చేశారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ పరిమితికి మించి చేసిన అప్పులు వల్ల ప్రతి ఒక్క పౌరుడిపైనా మోయలేని భారం పడుతుందన్నారు. మోడీ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి, దేశాన్ని దివాళా తీయిస్తున్నారని విమర్శించారు.మోదీ చేసిన అప్పులు చూస్తే భయమేస్తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న భారత్ కు ఈ అప్పులు మరింత భారం అవుతాయన్నారు. దీన్ని చూస్తే ఇండియా మరో శ్రీలంక అవుతుందా? అన్న అనుమానం వ్యక్తమవుతుందన్నారు. కాగ్ హెచ్చరించినా ఇంత పెద్ద మొత్తంలో అప్పులు చేయడమేమిటని ప్రశ్నించారు. ప్రధాని మోదీ పోటీ పడి చేస్తున్న అప్పులు దేశాన్ని మరింత ఇబ్బందుల్లోకి నెట్టే ప్రమాదం ఉందన్నారు జీడీపీ వృద్ధిరేటు అనుగుణంగా పోటీపడి అప్పులు తీసుకొస్తున్నారని అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రమాదకరమన్నారు. మరో వైపు దేశ ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని అన్నారు. తెస్తున్న అప్పుల డబ్బుంతా ఎటు పోతుందన్నారు. మన కళ్ల ముందు శ్రీలంక ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిన సంగతి తెలిసిందేనని అన్నారు. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి, ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని అన్నారు. ఇంకో వైపు డాలర్ మారకం విలువ రోజు రోజుకు దిగజారిపోతుందని ఆవేధన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పులు సద్వినియోగం కాకపోతే ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లే అవుతుందని నామ పేర్కొన్నారు.

# దళితబందు యూనిట్లను పరిశీలించిన కలెక్టర్

**చింతకాని/ఖమ్మం,మార్చి,20(విజయం న్యూస్):**

దళితబందు యూనిట్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ లబ్ధిదారులకు సూచించారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో దళితబందు పథక లబ్ధితో చేపట్టిన యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పొద్దుటూరు గ్రామంలో దళితబందు లబ్ధిదారులు నిర్వహిస్తున్న రెడిమెడ్ దుస్తులు, ట్రాన్స్‌పోర్ట్, కిరాణం, బోజనం పేపర్ ప్లేట్స్ యూనిట్‌లను కలెక్టర్ పరిశీలించారు. నిర్వహణ, ఆదాయం వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు లబ్ధిదారులకు యూనిట్ల నిర్వహణ పట్ల సలహాలు, సూచనలు తెలియచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ప్రభుత్వం దళితుల అభివృద్ధికి చేపట్టిన సంక్షేమ పథకంతో ఆర్థికంగా స్థిరపడాలని లబ్ధిదారులు నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ శ్రీనివాసరావు, తహశీల్దారు మంగిలాల్, ప్రత్యేక అధికారి పరందామా రెడ్డి, కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రజల వద్దకే "ఆర్టీసీ" బస్ పాసులు

**తిరుమలాయపాలెం, మార్చి 20 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఐకెపి కార్యాలయం లో సోమవారం ఖమ్మం జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఐకెపి ఏపిఎం అలివేలు మంగమ్మ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బస్సు పాసులు అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎంపీపీ మంగీలాల్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అలివేలు మంగమ్మ మాట్లాడుతూ దివ్యాంగులకు ఇది ఒక గొప్ప ఉపయోగపడే అంశం అని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దివ్యాంగులకు బస్సు పాసులు అందించడం సంతోషకరమని మండలం లోని దివ్యాంగులు పట్టణ




కేంద్రానికి వెళ్లి డిపో వద్ద పాడుగాపులు పడవలసి వచ్చేదని, బస్ పాసులకు అప్లికేషన్ ఇవ్వాలంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుందని గమనించి ప్రతి సంవత్సరం అర్హులైన దివ్యాంగులకు మండల కేంద్రంలో నే శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని మండలంలోని నిర్వహించినందుకు టీస్ ఆర్టీసీ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా డిపో ఇంచార్జ్ రవీందర్ మాట్లాడుతూ. ప్రజల వద్దకే ఆర్టీసీ అనే భాగంగా మండలంలోని అర్హులైన దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ చేయడం జరిగిందని. కార్యక్రమానికి మండల పరిధి నుండి 100 బస్ పాసులు అందించడం జరిగిందని . 40 వికలాంగత్వం ఉన్నవారికి 50 శాతం రాయితీ తో 100% వికలాంగత్వం ఉన్నవారికి ఉచిత బస్ పాసులు అందించడం జరిగిందని ఆయన వివరించారు. గతంలో ఆరు నెలలకు మాత్రమే బస్సు పాసులు ఉండేవని ఇప్పుడు సంవత్సరం పాటు ఉపయోగపడుతుందని అయన తెలిపారు ఈ బస్ పాస్ తెలంగాణ రాష్ట్రంలో పల్లె వెలుగు. ఎక్స్ప్రెస్. డీలక్స్. బస్సులలో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సీసీ బండ్ల నాగేశ్వరరావు, వెంకన్న, రవి, సావిత్రి, అనిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, మార్చి,20(విజయం న్యూస్)**

నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సోమవారం ఆకస్మికంగా తణిఖీ చేసారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులను హాల్ టికెట్స్‌తో సరిపోల్చి పరిశీలించారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్‌విజిలెటర్స్‌ను ఆదేశించారు. విద్యార్థులకు కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు, ఉండాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికారలు, సెల్‌ఫోన్ అనుమతించరాదని, సమీపంలో ఎటువంటి జీరాక్స్ సెంటర్లు ఉండరాదని, 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు కలెక్టర్ సూచించారు.



## సీఎం కేసీఆర్ చిత్రపటానికి సెర్ఫ్ ఉద్యోగులు పాలాభిషేకం

**కారేపల్లి మార్చి20 (విజయం న్యూస్):**

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్ ను వర్తింపజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవోను జారీచేయడాన్ని హర్షిస్తూ సింగరేణి మండల సెర్ఫ్ ఉద్యోగులు సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఐకెపి ఏపిఎం సురేంద్రబాబు మాట్లాడుతూ దాదాపు రెండు దశాబ్దాలుగా వివిధ హెూదాలలో విధులు నిర్వహిస్తున్న తమను గుర్తించిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు మా కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటాయని ఆనందం వ్యక్తం చేశారు. తమ చిరకాల కల నెరవేరేందుకు విశేష కృషి చేసిన మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇరుప సుహాసిని, సెర్ఫ్ ఉద్యోగులు తుమ్మలపల్లి అనిల్, షేక్ సొంద్, భూక్యా చైతన్య, బాలకృష్ణ, పగడాల పుష్ప, గౌసియా, రాజేశ్వరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుక

**ఏన్కూరు, మార్చి 20 (విజయం న్యూస్)**

మండలం ముదిరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏన్కూర్ ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటినుండి బడుగు బలహీన వర్గాల కోసం ఈటెల రాజేందర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఎన్నో ఏళ్లగా వెనకబడి ఉన్నటువంటి ముదిరాజులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ డీలో ఉన్న ముదిరాజులను బిసిఏ లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వెనుకబడి ఉన్నటువంటి ముదిరాజులకు ప్రభుత్వం గుర్తించి వెంటనే ఇన్ని ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చింతనబోయిన రుద్రగిరి, పొన్నెబోయిన రమేష్, లేళ్ల కృష్ణ, వినోదు, బాధరా కృష్ణ, అంబటి హరికృష్ణ, పోతనబోయిన నరేందర్, చిక్కుళ్ళ నరసింహారావు, మామిళ్ళ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## బిఎన్ తండాలో తుమ్మల పరామర్శ



**ఏన్కూరు, మార్చి 20 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండాకు చెందిన ఎంబిబిఎస్ విద్యార్థి ఇటీవల మృతి చెందిన బానోతు నవీన్ కుమార్ కుటుంబాన్ని సోమవారం బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. నవీన్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తల్లిదండ్రులు మాజీ ఎంపీపీ బానోతు మాధవి, రామారావు దంపతులను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, మండల నాయకులు మేడ ధర్మారావు, మేడికొండూరు ప్రసాద్,తాళ్లూరి అప్పారావు, మాదినేని లెనిన్, రేగళ్ల, నాగయ్య, సాయిలి నాగయ్య, పులబాల నరసింహారావు, మా లోతు బామ్మ, శోభన్ నాయక్, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు ఎండ్రాతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లి విందులో ఘర్షణ

### పలువురిపై కేసు నమోదు

**కారేపల్లి మార్చి20 (విజయం న్యూస్):**

పెండ్లి వేడుక విందులో కూర వేసే విషయమై వాగ్వివాదం జరిగి ఘర్షణ చోటుకున్న ఘటన కారేపల్లి మండలం మాణిక్యారంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మాణిక్యారం(గుడితండా) లో బానోత్ చిన్న రాములు ఇంటిలో వివాహం వేడుక జరిగింది. ఈ వేడుకలో విందు సందర్భంగా గుంపెల్లగూడెంకు చెందిన వ్యక్తులకు మటన్ కూర వేసే విషయంలో వాగ్వివాదం జరిగింది. ఇది ఘర్షణకు దారి తీయటంతో గుంపెళ్ళగూడెంకు చెందిన పలువురికికి గాయాల్కైనాయి. ఈ ఘర్షణలో భూక్యా చిన్న,అతని భార్య కళ్యాణిలకు తలకు గాయాల్కైనాయి. బాధితుల పిర్యాదు మేరకు బానోత్ నరేష్, కిరణ్,నవీన్,రాజేష్,రమేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు.



## వీఆర్ఏ సమస్యల "పరిష్కారం" కోసం మరోసారి ఆందోళన చేస్తాం

**తిరుమలాయపాలెం, మార్చి 20 (విజయం న్యూస్)**

వీఆర్ఏలకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు రెండున్నర ఏళ్లయిన అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని వీఆర్ఏ ఖమ్మం జిల్లా చైర్మన్ ఎస్.కె అజీజ్ అన్నారు. ఫిబ్రవరి 5న ఆర్థిక మంత్రి హరీశ్ రావును కలిసి వినతి పత్రం అందజేశామని, సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఆనాడు ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమయ్యాయి తప్ప ఆచరణకు నోచుకోవట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు,వీఆర్ఏ లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ వారు చేసే పనికి ఇచ్చే జీతానికి సంబంధం లేకపోయినా గ్రామాల్లో, మండలాల్లో ప్రజలకు విస్తృతమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన పేస్కేల్ జీవోను అమలు చేయాలని అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్స్ ఇవ్వడంతోపాటు 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలుగా ఇవ్వాలని ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమస్యలు పరిష్కారం అయ్యే వరకు రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

# ప్రజల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మంప్రతినిధి, మార్చి,20(విజయంన్యూస్):**

ప్రజల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. "గ్రీవెన్స్ డే" సందర్భంగా జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయల భవన సముదాయ సమావేశ మందిరంలో అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. భూసమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆసరా, వికలాంగ పెన్షన్ల మంజూరు తదితర సమస్యలపై అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలన చేసి సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం కొత్త లింగాలకు చెందిన పర్సా ఈశ్వరమ్మ తాను 5 సంవత్సరాలుగా బోదకాలు వ్యాధితో బాధపడుతున్నాని ఏ పనిచేయాలేకపోవడంతో ఇళ్లు గడవడం కష్టంగా ఉందని తనకు బోదకాలు బాదితులకు అందించే ఆసరా పింఛను ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును, వైరా మున్సిపాలిటీ 20 వ వార్డు కొణిజర్ల మండలానికి చెందిన కొర్రా వెంకన్న తనకు సంవత్సరం క్రితం పక్షవాతం రావడం జరిగినదని కాళ్లు, చేతులు చచ్చుపడటం వల్లన ఏ పనిచేయలేని పరిస్థితితో కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉన్నదని తనకు



వికలాంగుల పించను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాల్సిండి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం కలకొడిమ గ్రామంకు చెందిన రైతు కొత్త పల్లి కృష్ణారావు తనకు కలకొడిమలో సర్వేనెం.228/అ/1 నందు 38 కుంటల భూమి కలదని దానిని కుటుంబ అవసరాల నిమిత్తం విక్రయించడం జరిగినదని రిజిస్ట్రేషన్ చేయుటకు వెళ్ళగా భూమి అన్‌లైన్‌లో ఆసైన్డ్ ల్యాండ్‌గా చూపిస్తున్నదని, దానిని సరిచేయించి క్లియరెన్స్ ఇవ్వగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం ఒ.ఎస్.డి ధరణికి సూచించారు. సత్తుపల్లి మండలం జగన్నాదపురం ఆర్.అండ్.ఆర్ ప్యాకేజి కమిటీ సభ్యులు కిష్టారం ఓ.సి కొరకు సత్తుపల్లి మండలం, గిరిజన నిర్వాసిత గ్రామమైన జగన్నాదపురంలో భూములు, ఇండ్లు, ఇండ్ల స్థలములు సేకరించినందున నిర్వాసితులకు కేటాయించిన ఆర్.అండ్.ఆర్ సెంటర్ నందు అవసరమైన నిర్మాణాలు పూర్తి చేయించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి కలెక్టర్ సూచించారు. ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంకు చెందిన కొమ్మినేని నాగేశ్వరరావు తనకు భీమవరం గ్రామ కంఠంలో4-26ఏ అనే నెంబర్ ఇల్లు కల్గియున్నానని, దానికి రోడ్డు విస్తరణలో స్థలం, ప్రహరీ గోడను కోల్పోవడం జరిగినదని, దానితో పాటు ఇంటి వద్ద 41 అడుగుల కల్వర్టు నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని దానివల్ల తనకు చాలా అసౌకర్యం కలుగుచున్నదని అట్టి కల్వర్టును 31 అడుగులకు సవరించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్.అండ్.బి శాఖ అధికారికి సూచించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం గట్టయ్య సెంటర్‌కు చెందిన వికలాంగురాలు కూరపాటి రాంబాయి గత సోమవారం గ్రీవెన్స్‌లో తనకు ట్రైసైకిల్ మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తుతో వెంటనే ట్రైసైకిల్ మంజూరు చేయడం పట్ల జిల్లా కలెక్టర్‌కు బొకె అందించి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా స్థాయి అధికారులు తదితరులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### గార్లపాడు గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో మంత్రి పువ్వాడ

**బోనకల్/ ఖమ్మం,మార్చి,20(విజయంన్యూస్):**

గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో రూ.16 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనంను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక అనేక గ్రామాలలో మౌళిక సదుపాయాలుతో పాటు అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పంచాయతీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూ పలు రంగాలలో ముందుకు వెళ్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రం పచ్చదనంతో పాడి పంటలతో సుబిక్షంగా ఉండాలనేదే ప్రభుత్వ ఆకాంక్ష అని మంత్రి అన్నారు. ఖమ్మం జిల్లా గతంలో ఎన్నడూ లేని విదంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిధులు విడుదల చేస్తున్నదని, ఇండ్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లను అందిస్తున్నమని, సొంత స్థలం ఉన్న వారికి ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.3 లక్షలు అందించడం జరుగుతుందని, గ్రామాల్లో ప్రతి గుంటకూ సాగునీరు, ప్రతి ఇంటికీ తాగునీరు, నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ముఖ్యమంత్రి లక్ష్యం అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం, స్థానిక ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజ్ కి మంత్రి కేటీఆర్ బాధ్యుడు

### మంత్రి కేటీఆర్ తక్షణమే రాజీనామా చేయాలి
### బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ
### ఖమ్మం ధర్నాచౌక్ లో నిరసన దీక్ష చేసిన బీజేపీ



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

టీఎస్పీఎస్సీ పరీక్ష పేపర్ లీకేజ్ కు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ధర్నా చౌక్ వద్ద నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ వల్ల సుమారు 30 లక్షల మంది విద్యార్థుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయని, ఎంతో కష్టనష్టాలకు వచ్చి లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించి కోచింగ్ తీసుకొని విద్యార్థులు పరీక్షలు రాసిన తర్వాత పేపర్ లీకేజ్ వ్యవహారం వెలుగులోకి వచ్చి యువత మొత్తం నిరాశ మానసిక క్షోభకు గురవుతున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం టీఎస్పీఎస్సీ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, రాష్ట్ర మంత్రి కేటీఆర్ అండదండలతోటే పేపర్ లీకేజ్ అనేది జరిగిందని డబ్బులకి కక్కుతి పడి ఈ విధంగా విద్యార్థుల యొక్క జీవితాలతో ముఖ్యమంత్రి కుటుంబం చెలగాటమాడుతుందని పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కుటుంబం మొత్తం ఒకవైపు లిక్కర్ దందాలో మరొకరు పరీక్ష పేపర్లు లీక్ చేసే దందాలో ఉన్నారని వీరిని ఆదర్శంగా తీసుకొని టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రులు ఎక్కడ చూసినా సాండ్ మాఫియా గ్రావెల్ మాఫియా భూముల కబ్జాలతో టిఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం మసకబారిపోయిందని రాష్ట్ర ప్రజలు ఈ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎప్పుడు ఎన్నికలు జరిగినా బొంద పెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గెంటెల విద్యాసాగర్, దేవకి వాసుదేవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్, జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి, బోయినపల్లి చంద్రశేఖర్, వేల్పుల సుధాకర్, గుత్తా వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నకరికంటి వీరభద్రం, జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి రాజేష్ గుప్తా, మహిళా మోర్చా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు దొడ్డ అరుణ, పమ్మి అనిత, అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, టూ టౌన్ అధ్యక్షులు తాజ్ నూత్ భద్రం, త్రీ టౌన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ గుప్తా, రఘునాథపాలెం మండల అధ్యక్షులు పొట్లపల్లి నాగేశ్వరరావు, నాయకులు ఢీకొండా శ్యామ్, శాసనాల సాయిరాం, అంకతి పాపారావు, సురేష్, పసుమర్తి సతీష్, జంగిల్ రమణ, శంకర్ గౌడ్, ఫణి కుమారి, సుగుణ, జంపా, వల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా కార్టున్లతో రచించిన పుస్తకాన్ని అవిష్కరించిన కలెక్టర్

**ఖమ్మం,మార్చి,20(విజయం న్యూస్):**

కరోనా వైరస్ దాని వలన మనిషి ఎదుర్కొన్న అనుభవాలు తీసుకున్న,ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర విషయాలను గూర్చి నాడు తనద్కెన రీతిలో ప్రతి రోజు తన కార్టూన్ కళా ద్వారా వ్యంగ్య చిత్రా మాళికలతో కరోనా కార్టున్లతో ఖమ్మంజిల్లా ఖజానా ఉపసంచాలకులు వెంటపల్లి సత్యనారాయణ రూపొందించిన పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో సోమవారం ఆవిష్కరించారు. ప్రపంచంలోని మానవాళి జీవితాలని అతలాకుతలం చేసేందుకు గత శతాబ్దంలో వచ్చిన స్పానిష్ ఫ్లూలా మన కాలంలో వచ్చిన కరోనా వైరస్ మన జీవితాలని ఎంతలా కుదిపేసిందో మనందరికీ తెలుసు. ఇప్పటికీ దాని ప్రభావంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. మానవ జీవితాలపై ఎంతో ప్రభావం చూపిస్తున్న ఈ కరోనా వైరస్ దాని వలన మనిషి ఎదుర్కొన్న అనుభవాలు తీసుకున్న,ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలను గూర్చి నాడు తనద్కెన రీతిలో ప్రతి రోజు తన కార్టూన్ కళ ద్వారా వ్యంగ్య చిత్రాల మాళికను రూపొందించిన వెంటపల్లి సత్యనారాయణ వీటి ద్వారా నాడు నార్వే దేశం నిర్వహించిన అంతర్ జాతీయ కార్టూన్ పోటీలో ఇంటర్ నేషనల్ బెస్ట్ కార్టునిస్టు అవార్డ్‌ను అందుకొని నేడు తన కార్టూన్లతో కరోనా కార్టూన్ల



పేరుతో బుక్ ఆవిష్కరిచుకోవడం అభినందించదగ్గ విషయని, జిల్లా ఖజానా ఉపసంచాలకులుగా ఎంతో భాద్యతాయుత వృత్తిలో వుంటూ, చిత్రకళ పై వేంటపల్లి సత్యనారాయణ చేస్తున్న కృషిని జిల్లా కలెక్టర్ అభినందించారు. తన చిత్రాలను ఐడీవోఎస్ కలెక్టరేట్ కార్యాలయంలో సైతం ప్రదర్శించేలా చూడాలని వారు కొరారు. ఈ కార్యక్రమములో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో గల వివిధ శాఖల జిల్లా అధికారులు సమక్షములో జిల్లా కలెక్టర్ పుస్తకాన్ని ఆవిష్కరించడము జరిగింది. కార్యక్రమములో టీటీఅండ్ ఏజీఎస్ఏ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ మోదుగు వేలాద్రి ఏటీవోలు ప్రసన్నకుమార్, కృష్ణకుమారి, విజయ్ కుమార్, ఎస్టీవో లు సాగర్, మంజుల, శారద, తదితరులు పాల్గొన్నారు. ఆవిష్కరణ అనంతరము జిల్లా అధికారులకు కార్టూన్ బుక్‌లను పంపిణీ చేశారు.